VISALAANDHRA, VIJAYAWADA-4 Phone 396 * * * Regd No. M. 203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 53 | విజయవాడ • 26-5-1965 బుధవారం | 4 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 34.00	రు. 34.00
ఆరు నెలలు	15:50	17:00
మూడు నెలలు	7:75	8:50
ఒక నెల	2:65	2:90

మా స్టాకిస్టులుగా వుండుటకు మీ కిష్టమేనా ?

మైసూరు రాష్ట్రమంతటా నానాటి తీవ్రతరమౌతున్న ఆహార సంక్షోభం

మునిసిపాలిటీలలో చట్టబద్ధ రేషనింగ్, గ్రామాలలో అనధికార రేషనింగ్ కోరుతూ కర్ణాటక కమ్యూనిస్టు సమితి తీర్మానం

బెంగుళూరు, మే 24

కమ్యూనిస్టుపార్టీ కర్ణాటక రాష్ట్ర సమితి నాలుగు రోజులుగా జరుపుతున్న సమావేశం నిన్నటితో ముగిసింది. రాష్ట్రంలో ఆహార పరిస్థితి చాలా తీవ్రంగా వుండడాన్ని ప్రభుత్వం దృష్టిపెట్టాలంటూ రాష్ట్రంలోని మున్సిపాలిటీలన్నింటా చట్టబద్ధ రేషనింగునూ, గ్రామీణ ప్రాంతాలలో అనధికార రేషనింగునూ ప్రవేశపెట్టాలని సమితి కోరింది.

పరోక్ష తీర్మానంలో పాకిస్తాన్ దురాక్రమణను అందించి దేశరక్షణను సంపూర్ణ సహకారాన్ని వాగ్దానంచేసింది. పాకిస్తాన్‌కు అంతర్జాతీయంగా సామ్రాజ్యవాదుల వత్తాసు లభిస్తున్నారని చెప్పింది. పాకిస్తానను సమర్థిస్తున్న చైనాను ఖండించింది.

బ్రిటిషు ప్రభుత్వం తెస్తున్న వాణిజ్యపరులకు ప్రభుత్వం లొంగరాదని, యథాపూర్వస్థితి నెలకొనేవరకూ కాల్పుల విరమణకు అంగీకరించరాదని తీర్మానం కోరుతూంది.

డిటెన్యూలను విడుదల చెయ్యాలనీ, జైళ్ళలో పెట్టేలను పరిస్థితి చూడాలనీ, వారి కుటుంబాలకు తత్కాలివ్వాలనీ పరోక్ష తీర్మానం కోరింది.

పత్తర్యూత ప్రణాళిక నొకదానికి సమర్థనం అవసరమైంది. అది ప్రాతిపదికగా రాష్ట్ర న్యాయంగా అందోళన జరపడానికి నిర్ణయించింది. దొంగ వితరణలు, దొంగ బ్యాపారులమీద గట్టి తర్యలు తీసుకోవాలనీ పరోక్షంగా ప్రణాళికలో రిమాండుచేసిన వారిలో ఒకరు.

తమిళ సాయానికై బీహార్ డిమాండు

పాట్నా, మే 24

రాష్ట్రంలో తలెత్తిన ఆహార సంక్షోభం మంచి బయటపడడానికి వెంటనే ఒకటిన్నర లక్షల టన్నుల ఆహార ధాన్యాలను పంపవలసిందిగా బీహార్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్లు తెలుస్తూంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సాహే పత్రికలను కేంద్ర ఆహార మంత్రికి స్వయంగా తెలియపరచి వెంటనే సహాయం అందజేసిందిగా కోరినట్లు తెలుస్తూంది.

కేంద్రం రాష్ట్రానికి సరుకులు సరిగ్గా సరఫరాచేయకపోవడంచేత రాష్ట్రంలో ఆహార ధరలు పెరిగాయని అధికారులు అంటున్నారు.

ఆహార పరిస్థితి బాగున్నదట
శ్రీ సుబ్రహ్మణ్యం ఆత్మసంతృప్తి

మద్రాసు, మే 24

దేశంలో ఆహార పరిస్థితి మెత్తమీద బాగానే వున్నదంటూ కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేటిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

బాగోయే నెలలు గడ్డునే అయినా నాపని సులువుగానే వెళ్ళదీయగల మనుకుంటున్నాను. విడుదు మారిగా దిక్కుమానడబోమనీ అయన అన్నారు.

ధాన్య సేకరణ విషయంలో కూడా దేశం మంచి పరిస్థితిలోనే వున్నదంటూ అంధ్ర, ఒరిస్సాలలో మాత్రం సేకరణ కొంచెం తగ్గిందన్నారు. అయితే త్వరలోనే దానిని సవరించగలమన్నారు. ఈ ఏడాది ఆఖరులోపున అంధ్ర మంచి 8 లక్షల టన్నులూ, ఒరిస్సానుంచి రెండున్నర లక్షల టన్నులూ సేకరించవలసి వుంటుందన్నారు. ఇంతవరకు అంధ్ర మూడున్నర లక్షల టన్నులూ, ఒరిస్సా ఒకటిన్నర లక్షలూ మాత్రమే సేకరించింది. మద్రాసు 5 లక్షల టన్నులు సేకరించి తన గమ్యాన్ని చేరింది అన్నారు.

కొత్త గోదాములను నిర్మించడమూ, ఇప్పటున్న వాటిస్థానాలు చెడకుండా కాపాడడమూ విషయం పరిశీలిస్తున్నా మన్నారు.

అమెరికా నుంచి బియ్యం కొనుగోలు

న్యూఢిల్లీ, మే 24

అమెరికన్ సరఫరా డాలర్లనుంచి 4,15,988 టాన్లు విదువగల బియ్యం కొనుక్కొనేందుకు అమెరికా ఇండియాకు అనుమతి నిచ్చింది.

ఈ అనుమతి ప్రకారం పి. ఎల్. 480 క్రింద 38000 టన్నుల బియ్యాన్ని ఇండియా తీసుకోవచ్చు

శ్రీ సంజీవరెడ్డి మాస్కో ప్రయాణం

న్యూఢిల్లీ, మే 25

కేంద్ర ఉక్కుగనులమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడుదయం విమానంలో మాస్కోకు బయలుదేరారు.

వీరు 26 రోజులపాటు సోవియటులోనూ మరి అయిదు యూరపియన్ దేశాలలోనూ పర్యటింతున్నారు. కొత్త ఉక్కు కర్మాగారాల నిర్మాణానికి, దాదా లోక మంచి బొగ్గు తవ్వకంలో సహకరించేందుకూ గల అవకాశాలను వారు అయా దేశాలతో సంప్రదించడానికై వెడుతున్నారు.

వీరు మాస్కాలో జూన్ 1 వ తేదీ కూ వుంటారు. అక్కడినుంచి లండన్ వెళ్ళి పరిశీలిస్తారు. (జూన్ 16)

ఈ రెండుసార్లు కేగాక వీరు వర్షపు ఆర్మనీ లోని కొలోన్, పారిస్, వార్సా లెనిన్‌లకు కూడా వెడతారు.

తిరిగి న్యూఢిల్లీకి జూన్ 29 వ చెరుకుంటారు. ఉక్కుశాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ కె.పి. మాడప్ప వారి వెంటవెళుతున్నారు.

బ్రిలియన్, బొకారో ఉక్కుకర్మాగారాలకిచ్చే సాయం గురించి మాట్లాడడమే గాకుండా శ్రీ రెడ్డి సోవియట్ అధికారులతో ఈ కర్మాగారాలకు సరఫరా చేయగలిగేటట్లు ఇనుము గనులనూ, బొగ్గు గనులనూ వృద్ధి సరవడం గురించి కూడా సంభాషణలు జరుపుతారు.

తూర్పు సరిహద్దులో భారీ ఎత్తున పాక్ సైనిక కేంద్రీకరణ

తూర్పుపాకిస్తాన్‌కు ఫిరంగిదళాలతరలింపు

షిల్లాంగ్, మే 24

తూర్పు సరిహద్దులో పాకిస్తాన్ భారీ ఎత్తున సైన్యాన్ని కేంద్రీకరించిందని అధికార వర్గాలవారు నేడిక్కడ చెప్పారు.

పశ్చిమ పాకిస్తాన్ నుంచి తూర్పుపాకిస్తాన్‌కు విమానాలద్వారానూ, సముద్ర మార్గాలలోనూ అదనపు సైనిక బలగాలను చేరవేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ సైనిక దళాలలో ఎక్కువ సంఖ్యలో ఫిరంగి దళాలను తరలిస్తున్నారు. వీటిని సరిహద్దుల్లో వ్రస్తుతమున్న కైఫిల్‌పూర్ స్థావరంలో (ఢాకా, మెడకాళ్ళు, అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని త్రిపురా, కదార్, ఖాసీ, జయంతియా కొండలు, కాచార్ కొండల ఏడుగురూను, తూర్పు పాకిస్తాన్ పశ్చిమ బెంగాల్ సరిహద్దులో పాకిస్తాన్ యుద్ధ తరహా తర్యలను కొనసాగిస్తున్న కీలక ప్రాంతాలలోనూ వీరిని ఉపయోగిస్తారు.

తూర్పు పాకిస్తాన్‌లో సైనిక దళాలను ఇటీవల రెట్టింపు చేశారని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు. ఇంతకుముందు పాకిస్తాన్‌కు ఒకేఒక డివిజన్ పోరాటదళంవుంది. దీనికి సమానంగా తూర్పు పాకిస్తాన్‌లో రైఫిల్ దళం వుంది. పాకిస్తాన్ పోరాటదళం డివిజన్‌లో అదనపు సహాయదళాలు దాదాపు 20 వేలమంది సైనికులున్నారు.

లాతిల్లా - దుమబారీ రంగంలో భారీకాల్పులు

లాతిల్లా-దుమబారీ రంగంలో నిన్నటి రోజున పాక్ సైనికులు భారీ ఎత్తున కాల్పులు కొనసాగించారని ప్రభుత్వ ప్రతినిధి నేడు చెప్పారు.

ఖర్తర్‌పుర్ ప్రాంతం ఆధునాతనమైనవుద్యుత్ బ్యాటరీలు ఎడుగు కాల్పులు జరిపాయి. పరిహ్వదళాలు ఎడుగు కాల్పులు జరిపాయి.

ఈ ప్రాంతంలో గత మూడు వారాలుగా నిర్విరామంగా కొనసాగుతున్న కాల్పుల వలిరంగా ఉభయపక్షాలకు నష్టాలు వాటిల్లాయి. అయితే నష్టాలు ఏమేరకు జరిగింది అన్నది సైన్య సంఖ్య తెలియదని ప్రతినిధి తెల్పాడు.

అయితే 20 మందిపైగా పాక్ సైనికులు మరణించి వుంటారని, దీనికి రెట్టింపుమంది క్షతగాత్రులై వుంటారని అయన అన్నాడు.

భద్రతా సంఘంలో అమెరికా వెనుకంజ

డొమినికన్ రిపబ్లిక్‌లో సైనికజోక్యాన్ని కొనసాగించే సమస్యపై

న్యూయార్క్, మే 25

డొమినికన్ రిపబ్లిక్‌లో శాంతిని కాపాడే ప్రధాన బాధ్యత అమెరికన్ రాజ్యాలు వహించవలసి వస్తుందనీ అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్‌సన్ శుక్రవారం పంపంలో మొన్న ప్రతిపాదించిన తీర్మానాన్ని ఇప్పుడు ఉపసంహరించుకున్నారు.

మారిన పరిస్థితులు దృష్ట్యా ఆ తీర్మానం అవసరం తీరిపోయిందని స్టీవెన్‌సన్ అన్నారు.

అయితే ఆ తీర్మానం ఓడిపోవడం కాయమని, అందుచే ఓట్లకంటే ఎక్కువ ఆ తీర్మానానికి అనుకూలంగా పడబోవని తేరిపందువలనే అమెరికా తన తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నదని దౌత్య పరిశీలకులు భావిస్తున్నట్లు పి. టి. ఐ. ప్రత్యేక విలేకరి తెలుపుతున్నాడు.

అమెరికా తీర్మానాన్ని ఫ్రాన్స్ తీవ్రంగా వ్యతిరేకించింది.

ఇది ఇలా వుండగా డొమినికన్ రిపబ్లిక్‌లో ఇరు పక్షమధ్య ఐక్యత సాధించి, కాల్పుల విరమణ ప్రయత్నాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు సాగిస్తవడుతున్నాయి.

కాంతో డొమింగోలో పోరాట విరమణ అమలు జరుగుతున్నది. ఆ నగరానికి ఆహార పదార్థాల సరఫరా తిరిగి ప్రారంభమైంది.

అమెరికన్ రాజ్యాల సంస్థ ఏర్పాటు చేసిన ఉమ్మడి సైన్యం ఆ నగరంలో శాంతి, భద్రత రక్షణ బాధ్యతలను స్వీకరిస్తున్నది.

డొమినికన్ రిపబ్లిక్ ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. ప్రభుత్వోద్యోగులకు జీతాలివ్వడానికి ప్రభుత్వ ధనాగారంలో డబ్బు లేదు.

డొమినికన్‌పై అమెరికా వైఖరి
రష్యా విమర్శ

బరావ, మే 25

డొమినికన్ రిపబ్లిక్‌లో అమెరికా సేనలు వుండటం ఏ వ్యాయసూత్రప్రకారం సమర్థనీయమో తెలుపవలసిందిగా భద్రతా సమితిలో సోవియట్ ప్రతినిధి పెడరింకో అమెరికా ప్రతినిధి స్టీవెన్‌సన్‌ను సూటిగా ప్రశ్నించాడు.

ఎన్ని తుపాకీల్లుడు తగిలించుకొన్నప్పటికీ అమెరికన్ దౌత్యప్రభావం మారబోదనీ అయన అమెరికాను విశదంగా విమర్శించాడు.

డొమినికన్ రిపబ్లిక్‌నుంచి అమెరికన్ సేనలు తక్షణం వైదొలగాలని పెడరెంకో డిమాండ్ చేశాడు.

పాక్-భారత సెక్టర్ కమాండర్ల సమావేశం

కలకత్తా, మే 24

పశ్చిమ బెంగాల్ సరిహద్దు పోలీసు సెక్టర్ కమాండర్లు తూర్పుపాకిస్తాన్ సెక్టర్ కమాండర్లు తీస్‌బిగావద్ద త్వరలో సమావేశం అవనున్నారు. తీస్‌బిగా ప్రాంతంలో అన్ని కాలాలకు ఉపయోగపడే రోడ్డులను నిర్మించడాన్ని గురించి యీ సెక్టర్ కమాండర్ల సమావేశంలో సంప్రతింపులు జరుపుతారు.

కచ్ సమస్యను ఇప్పట్లో తేల్చరా ?
రావల్పిండిలోని అభిజ్ఞ వర్గాల భావన

రావల్పిండి, మే 24

కచ్‌రాన్ ప్రాంతంలో యుద్ధ విరమణ విషయమై బ్రిటన్ పాల్గొన్నదని మధ్యవర్తిత్వం ఇప్పట్లో తేలదేదని ఇక్కడ అభిజ్ఞ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

బ్రిటిష్ యుద్ధ విరమణ ప్రతిపాదనలపై పాక్ ప్రభుత్వ ప్రతినిధులతో బ్రిటిషు దౌత్య ప్రతినిధులు నేడు చర్చించారు. ఈ చర్చలు తిరిగి బుధవారంనాడు ప్రారంభం కాగలవట.

ఎవరెస్ట్ శిఖర విజేతలకు సోవియట్ అభినందనలు

శిఖరంపై బుద్ధవిగ్రహాన్ని తొలి భారతీయ జట్టు నిక్షేపించిన వైనం

న్యూఢిల్లీ, మే 24

ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడంలో విజయం సాధించిన భారతీయ దళం, శిఖరాగ్రంపై బుద్ధుని విగ్రహాన్ని కొన్ని వెండి నాణాలను నిక్షేపించింది. గత గురువారం 29028 అడుగులున్న యీ ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కినవ్యక్తులు నవాంగుగోంబూ తన మేనమామ, ప్రవరమంగా యెవరెస్టు శిఖరాన్ని అధిరోహించినవారు అయిన టెన్సింగ్ యిచ్చిన బుద్ధుని విగ్రహాన్ని శిఖరంపై వుంచారు. నవాంగుగోంబు తల్లి యిచ్చిన వెండి నాణాలను, భార్య యిచ్చిన చేతిరుమాలును శిఖరంపై వుంచారు.

సోవియట్ అభినందనలు

భారతీయ పర్వతారోహక దళాన్ని సోవియట్ పర్వతారోహక సంస్థవాడు అభినందించాడు.

మాస్కోలో యీ నెల 21 న జరిగిన సమావేశంలో ఈ సంస్థవారు తమ అభినందనలు తెలియచేస్తూ, హిమాలయా శిఖరాలను అధిరోహణా దక్షతలో భారతదేశం మహోజ్వలమైనదక్షతను సాధించినందుకు స్నేహితులైన సోవియట్ పర్వతారోహక బృందంతోటి సంతోషిస్తూందని అన్నారు.

ఈ సందేశాన్ని టాస్ విడుదలచేసింది.

అమెరికా అభినందనలు

ఎవరెస్టు శిఖరాన్నిఅధిరోహించిన భారతీయ దళాన్ని అభినందిస్తూ అమెరికా అల్పైన్ క్లబ్ న్యూయార్కువాడు ఒక సందేశాన్ని పంపించాడు. లండన్‌లోవున్న భారతీయ హైకమిషనర్ శ్రీ జీకాడ్ మెహతా, పాటియాలా మహారాజా శ్రీయా దవీంద్రసింగ్‌లుకూడా తమ అభినందనలు తెలియచేశారు.

మహగోబిల్లా పర్వతపురం హైస్కూలు కమిటీకి పర్వతపురం మున్సిపల్ కౌన్సిల్‌నుండి ఒకరిని ఎన్నుకొనవలసినదానికి 21 న జేరిన ఎన్నికలు జరిగాయి. మున్సిపల్ కౌన్సిల్ అధికార పక్షం నుండి శ్రీ వట్టినేని సూర్యనారాయణగారు ఎన్నికయ్యారు.

అమెరికా పాశవిక చర్యకు వియత్నామ్ పసిపాపల బలి

హనోయ్, మే 24

అమెరికా యుద్ధ విమానాలు ఉత్తర వియత్నామ్‌లో అనువత్రి, పాఠశాల, మార్కెట్, ప్రాంతాలపైన బాంబులు వేసిన పరిణామంగా స్త్రీలు, పిల్లలతోసహా 78 మంది మరణించడం గాని, గాయపడటంగాని జరిగిందని 'నవచైనా' వార్తా సంస్థ ప్రకటించింది.

దక్షిణవియత్నాంలో రైల్వే వంతెనల కూల్చివేత
వియట్‌కాంగ్ విజయం

సైగాన్, మే 24

దక్షిణ వియత్నామ్‌లో ప్రధాన రైల్వే మార్గంపై నాలుగు పెద్ద వంతెనలను, రెండు చిన్న వంతెనలను వియట్ కాంగ్ గెరిల్లాలు నేడు కూల్చివేశారు.

సైగాన్‌కు తూర్పుగా 80 మైళ్ళ దూరంలోవున్న దానంగ్‌కు, అక్కడకు 60 మైళ్ళ ఉత్తరానవున్న హ్యూ నగరానికి మధ్యగల రైళ్ళ రాకపోకలకు దీనివల్ల విఘాతం ఏర్పడింది.

హ్యూ నగరం దక్షిణ వియత్నామ్‌లోని మూడవ పెద్దనగరం. ఆ నగరానికి చేరవలసిన సరకులన్నీ దాంపుమీదుగ ఈ రైలుమార్గం ఖీడుగానే పోవలసి వున్నది.

ఈ రైలు మార్గాన్ని పునరుద్ధరించడానికి, శీఘ్రంగా కార్మికులు పైనికులచేత క్రింద రాత్రంతా పనిచేస్తున్నారు.

దక్షిణ వియత్నాం:

గెరిల్లాలచే రైల్వే వంతెనల ధ్వంసం

అమెరికా సైనిక సలహాదార్లతోసహా పెక్కుమంది సైనికులవధ

దానాంగ్, మే 24

దక్షిణ వియత్నామ్‌లో ప్రధానమైన ఉత్తర దక్షిణరైల్వేమార్గంలోని మూడు రైల్వే వంతెనలను, రెండు కల్వర్టులను వియట్‌కాంగ్ గెరిల్లాలు నేడు ధ్వంసంచేశారు.

దక్షిణ వియత్నామ్‌లో ఉత్తరప్రాంతంలోని నగరాలైన దానాంగ్, హ్యూ నగరాలను కలిపే రైలుమార్గం 60 మైళ్ళ పొడవునా నాలుగు ప్రేలుళ్ళు సంభవించాయని ఇక్కడకి అందిన మొదటి వర్తమానం తెలుపుతున్నది. ఈ నగరంలో ఉత్తర వియత్నామ్ పరిహద్దుకు 80 మైళ్ళదూరంలో వున్నాయి.

సైగాన్ సైనికుల వధ

సైగాన్‌కు నైరుతిమూలగా 150 మైళ్ళ దూరంలో వియట్‌కాంగ్ గెరిల్లాలు నిన్న రాత్రి సైగాన్ ప్రభుత్వ సైనికులను చుట్టుముట్టి ఒక అమెరికా సలహాదారునూ, 36 మంది ప్రభుత్వ సైనికులనూ మట్టుపెట్టారని నేడు సైగాన్‌లో ప్రకటించారు.

వీరేగాక మరొక అమెరికా సైనిక సలహాదారుకూడా కనిపించడంలేదని, 42 మంది సైనికులు గాయపడ్డారని మరో 24 మంది సైనికులు కనిపించడంలేదని అమెరికా సైనిక ప్రతినిధి చెప్పాడు.

దక్షిణ వియత్నామ్ సైనిక సదాలం ఉల్లా ప్రధాన కేంద్రమైన రాయ్‌బిన్‌కు వస్తూ వుండగా వియట్‌కాంగ్ గెరిల్లాలు దాడి చేశారు.

ఇదే సమయంలో వియట్‌కాంగ్ గెరిల్లాలు రాయ్‌బిన్ నగరంపై కూడా దాడి చేశారు. అయితే దీనిని త్రిప్పి కొట్టడం జరిగిందని చెప్పారు.

ఈ ప్రాంతానికి హుటా హుటిని అమెరికన్ హెలికాప్టర్లను తరలించారు.

ఈ ప్రాంతానికి మరొక రేంజర్ బెటాలియన్‌ను కూడా పంపారని ఐతే వాతావరణం ప్రతికూలంగా వున్నందున అది అక్కడకు చేరలేదని అంటున్నారు.

రైల్వే బ్రిడ్జిలను పేల్చివేసిన తరువాత ఆ ప్రాంతానికి డి. వియత్నామ్‌పై సైనికులను పంపారు. వీరు ఈ ప్రాంతంలో నలుగురు గెరిల్లాలను దంపారని 18 అయుధాలతోసహా ఐదుగురిని పట్టుకొన్నారని చెబుతున్నారు. ఈవందర్భంగా 30 మంది అనుమానితులను అరెస్టు చేసినట్లు పైనిక వార్తలు తెలుపుతున్నాయి.

బొలీవియా గనులపై సేనల ముట్టడి

కార్మికులపై ప్రభుత్వసేనల అగ్నివర్షం

లాపాజ్, మే 25

బొలీవియాలో సాయుధులైన కార్మికుల అదీనంలోవున్న ప్రభుత్వ గనులను ఆక్రమించుకొనడానికి సైనిక ప్రభుత్వం తన పదాతి, పై మానిక బలాలను ప్రయోగించింది.

రాజధాని నగరం లాపాజ్‌కు 12 మైళ్ళ దూరంలో వున్న మిల్లునీ గనిని ఆక్రమించుకొనడానికి తీవ్రమైన పోరాటం సాగించవలసి వచ్చింది.

ఈ పోరాటంలో మృతుల సంఖ్య, గాయపడినవారి సంఖ్య ఎంతో ఖచ్చితంగా వివరాలు అందలేదు.

బొలీవియా మాజీ ఉపాధ్యక్షుడు, కార్మిక నాయకులు జువాన్ లెచిన్ ఓట్సెండోను ప్రభుత్వం దేశ బహిష్కారం కావించడంతో, గత వారం రోజులుగా దేశ మంతటా తిరుగుబాటులు, ప్రదర్శనలు, సార్వత్రికసమ్మె సాగుతున్న విషయం 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

బొలీవియా యుద్ధ విమానాలు కార్మికులపై అగ్నివర్షం కురిపిస్తున్నవి. కార్మికుల అదీనంలోవున్న గనులన్నింటిని ఆక్రమించుకోవడానికి పైన్యాలు తరలించబడ్డాయి.

తొలి వార్త

లాపెజ్, మే 24

బొలీవియాలో గనులను స్వాధీనం చేసుకొనవలసినదిగా ప్రస్తుతం బొలీవియాను పరిపాలిస్తున్న సైనిక ముఠా సైన్యాన్ని ఆదేశించింది.

పరిశ్రమలలో పైనిక జోక్యానికి ఆదేశం దడం ఇదే ప్రథమం.

బొలీవియాలో గనులను కార్మికులుస్వాధీనం చేసుకొని ఉన్న విషయం పాఠకులకు విదితమే. కార్మిక నాయకులు జువాన్‌లెచిన్ ఓట్సెండోను దేశనుండి బహిష్కరిస్తూ పైనిక ముఠా జారీచేసిన ఉత్తర్వులకు నిరసనగా గత సోమవారంనుండి ఇక్కడ గనుల, ప్యాక్టరీ కార్మికులు సార్వత్రిక సమ్మె చేస్తున్న విషయం కూడా పాఠకులకు విదితమే.

ప్రభుత్వ పైనికులు గనుల ప్రాంతాన్ని చుట్టుముట్టి కార్మికులపై కాల్పులు కొనసాగిస్తున్నారు. ఈ పోరాటంలో ఇప్పటికి కనీసం 5 గురు మరణించారు, 36 మంది గాయపడ్డారు.

బెల్జియమ్ ఎన్నికల ఫలితాలు

బ్రస్సెల్స్, మే 24

బెల్జియమ్‌లో జరిగిన పార్లమెంటరీ ఎన్నికలలో సోషలిస్టులు 21 స్థానాలను, మిశ్రమ ప్రభుత్వంలోని రెండవ పక్షమైన క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీ 10 స్థానాలను కోల్పోయాయి.

సోషలిస్టు, క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీల మిశ్రమ ప్రభుత్వం రాజీనామా యిచ్చింది.

కాగా, ప్రీడమ్ అండ్ ప్రోగ్రెస్ పార్టీ 26 స్థానాలను అదనంగా గెల్చుకొన్నది.

రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నరుగా శ్రీ అడార్కర్

న్యూఢిల్లీ, మే 24

అయిదు సంవత్సరాలపాటు రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నరుగా ఆర్థికశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ డి. ఎస్. అడార్కర్‌ను నియమించారు. జూన్ నెలలో తీయిన పదవినిచ్చి స్వీకరిస్తాడు.

పోయిన జీవం: పోసిన ప్రాణం
ఇటలీలో వైద్యులు సాధించిన విజయం

రోమ్, మే 24

జీవం కోల్పోయి, మాతృగర్భంనుంచి బయటపడిన పసిపాపకు, రెండు గంటల సేపటి ఇటలీలో వైద్యుడు తిరిగి ప్రాణం పోశాడు.

నిండు గర్భవతి తుది శ్వాస విడిచిన 20 నిముషాలకు అనువత్రికి కొనిరాబడింది. డాక్టరు వెంటనే ఆపరేట్ చేసి ఆమె గర్భంలోని పసిపాపను బయటకు తీశాడు. అయితే, ఆ పసిపాప అప్పటికే ప్రాణం కోల్పోయింది

అప్పుడుడాక్టరుయంత్రపరికరాల సహాయంతో, ప్రాణవాయువును ఆ పసిపాప ఊపిరితిత్తులలోకిఎక్కించి, కృత్రిమమైన శ్వాసకల్పించి, రెండుగంటల అనంతరం ఆ పసిపాపకు తిరిగి ప్రాణం పోయడంలో కృతకృత్యుడు కాగలిగాడు.

13 ప్రాణాలు తీసిన గ్లుకోజ్ ఇంజక్షన్‌లు
తయారుచేసిన కంపెనీ వారికి జైలు శిక్షలు

బరోడా, మే 24

1962 డిసెంబరులో గుజరాత్‌లో 13మంది రోగులు గ్లుకోజ్ ఇంజక్షన్‌లు యివ్వడంలో మృతిచెందారు. ఈ గ్లుకోజ్ ఇంజక్షన్లనుతయారు చేశారన్న నేరంపై "ఆనటాస్" అనే స్థానిక మందుల కంపెనీలోని ముగ్గురు పనివారికి నేడిక్కడ కఠిన జైలు శిక్షలను, జరిమానాలను విధించాడు. కంపెనీకి ప్రత్యేకంగా రు. 6000 జరిమానా విధించాడు.

ఢిల్లీలో ప్రదర్శనలపై నిషేధం

న్యూఢిల్లీ, మే 24

రాజధాని పురిలో నలుగురు [illegible] పాల్గొనేవుంటే అయుధాలు [illegible] నిషేధం విధించబడ్డాయి. ఈ నిషేధం రేపటినుండి 15 రోజులపాటు అమలులో వుంటుంది.

అమెరికా ఉపగ్రహ ప్రయోగం

వాషింగ్టన్, మే 25

చిన్న చిన్న ఉల్కలను పరిశీలించే నిమిత్తం అమెరికావారు ఒక ఉపగ్రహాన్ని ప్రయోగించింది.

రష్యా విధానాలకు చైనా వక్రభాష్యం

ఆల్జీర్స్ సభలోసోవియట్‌కు స్థానం కూడదంటూ నవచైనా వార్తాసంస్థ ప్రచారం

కొలంబో, మే 25

ఆల్జీర్స్‌లో జరుగనున్న ఆసియా-ఆఫ్రికా రాజ్యాల మహాసభకు సోవియట్ యూనియన్ ఆహ్వానించటం ప్రమాదకరమని చైనా ప్రభుత్వం బాహాటమైన ప్రచారాన్ని ప్రారంభించింది.

ఆల్జీర్ మహాసభ పూర్వరంగానికి సంబంధించిన సమాచారం ఇంటూ నవచైనా వార్తాసంస్థ సింహళంలో వంచిపెరుతున్న వ్యాపార రూపంలో ఈ ప్రచారం కొనసాగిస్తున్నారు.

ఆల్జీర్స్ మహాసభ లక్ష్యాల పాధనకు ప్రమంత శాంతి అవసరమని పాదిండడం ద్వారా, సోవియట్ నాయకులు ఆసియా ఆఫ్రికన్ రాజ్యాల మహాసభ పురాయిలో ఎసకుపెట్టజూస్తున్నారని నవచైనా వార్తాసంస్థ జారీచేసిన ఒక వ్యాసంలో ఆరోపించారు.

ప్రమంత శాంతిని గురించి వక్కాణించుతమంటే, నిజానికి సామ్రాజ్యవాద, వలస విధాన వ్యతిరేకతను నిస్సారం చేయడమేనని, జాతీయ విమోచనోద్యమాలకు తగినంతగా రోడ్డాటు యివ్వకపోవడమేనని ఆ వార్తా సంస్థ వాదిస్తున్నది.

సోవియట్ యూనియన్ అనుసరిస్తున్న తప్పుడు విధానాన్ని ఆసియా, ఆఫ్రికాదేశాలు అమోదించడంకల్ల అని ఆ వార్తాసంస్థ ప్రకటించింది.

బ్యాంకులు జాతీయం చేయాలని డిమాండ్
హైద్రాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల 8 వ మహాసభ ముగింపు

హైదరాబాద్, మే 24

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు వుద్యోగుల ఫెడరేషన్ 8 వ మహాసభ ఇక్కడ నిన్న రాత్రితో ముగిసింది. బ్యాంకుల జాతీయం చేయాలని సమావేశం డిమాండు చేసింది.

దేశంలో ప్రజాప్రయోజనం అంతకంతకు బ్యాంకుల జాతీయకరణకు అనుకూలంగా బలపడుతున్నందుకు హరం తెలుపుతూ, తమ సంఘం దేశ ఆర్థిక వృద్ధి కోసం బ్యాంకులను జాతీయం చేయాలని పదేపదే కోరుతున్నదనీ, ప్రభుత్వం వెంటనే బ్యాంకులను జాతీయం చేయాలనీకోరింది.

రిజర్వుబ్యాంకు హైదరాబాద్‌లో ఎక్స్ఛేంజి కంట్రోల్ తెరవడం పరిశ్రమలు, వ్యాపారాల అభివృద్ధికి అత్యవసరమనీ, ప్రస్తుతం విదేశీ మారకంకావలిసిస్తే రిజర్వుబ్యాంకు ముద్రాంక అనీలు ద్వారా పరిశీలనవలసి వస్తున్నదనీ తీర్మానం చేశారు.

పారిశ్రామిక తగాదాల చట్టంలోని 'వర్క్‌మెన్' అనే పదాని కిచ్చిన నిర్వచనాన్ని మార్చాలని సమావేశం వేరొక తీర్మానంలో కోరింది. పదేళ్ళ ఈ మధ్య జీతాలు పనిముట్లు పెంచడం, రూపాయి విలువ విపరీతంగా పడిపోవడం దృష్ట్యా 'వర్క్‌మెన్' అనే పదం రోజు రూపాయల వరకు జీతం తెచ్చుకొనేవారికిగాక వేయి రూపాయలవరకూ తెచ్చుకొనేవారికి వర్తించేటట్లు సవరించాలని కోరాయి.

ఆంధ్ర బ్యాంకు శ్రీ గణపతి మీద జరిపిన దాడులకు నిరసిస్తూ వారిని తిరిగి చేర్చుకొని ఉద్యోగ భద్రతలు సంపూర్ణంగా కలిగించాలని వేరొక తీర్మానంలో కోరాయి.

శ్రీ రాజ్‌బహదూర్‌గౌడ్, శ్రీ సుందరరావు గార్లు ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా తిరిగి ఎన్నుకోబడ్డారు.

విశాలాంధ్ర

భాషా సమస్య

భాషా సమస్యపై కేంద్రమంత్రి వర్గం ఆమోదించినపథకంలోని అంశాలను పరిశీలిస్తే ప్రభుత్వం ఈ సమస్యపై తిరిగి వెనుకడుగు వేస్తున్నట్లు స్పష్టమౌతుంది.

ఈ పథకంలోని ముఖ్యాంశాలివి:

హిందీ యేతర ప్రాంతాలకు చెందిన అన్ని శాసనసభలు, భారత పార్లమెంటులో మూడింట రెండువంతుల మెజారిటీ, ఆమోదించేవరకు, హిందీయేతర రాష్ట్రాలలో, కేంద్రమూ, హిందీరాష్ట్రాలు ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ ఉండాలి.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలన్నీ ఇంగ్లీషులోనే కొనసాగాలి

త్రిభాషాసూత్రాన్ని అన్నిరాష్ట్రాలు ఖచ్చితంగా అమలు పరచాలి.

అధికార భాషా హోదానుండి ఇంగ్లీషును వెన్వెంటనే తొగించి, హిందీని ప్రవేశపెట్టే తొందరపాటును కేంద్రం కొంతవరకు వదలుకున్నట్లు పై తీర్మానం ద్వారా తోడవడుతున్నా, భాషా సమస్య సమగ్ర పరిష్కారానికి మాత్రం ఈ సూచనలు తోడ్పడవు.

ప్రాంతీయ భాషలను సమగ్రంగా అభివృద్ధి పరచేందుకు కేంద్రం ఒక పథకాన్నికూడా పొందించి అమలు జరపడమూ, కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో ఏటక్కరాష్ట్రానికిగాని అన్యాయం కలగకుండా చూడటం, ఈ రెండూ భాషా వివాదం సమగ్ర పరిష్కారానికి మార్గాలు.

ఇందుకుగాను, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో కోటా పద్ధతి, అన్ని భాషలలోనూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణ, పార్లమెంటు చర్చలు అన్ని ప్రాంతీయ భాషలలో జరిగే ఏర్పాటు, ఈ మూడు చర్యలూ అత్యవసరం

మార్చినెల మొదటివారంలో జరిగిన కాంగ్రెసు కార్యవర్గం, పై మూడు అంశాలలో, మొదటి రెంటికీ దాదాపు ఆమోదముద్ర వేసింది.

వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యావేత్తలు ప్రముఖులు, ప్రజాతంత్రవాదులు పై సూచనలన్నిటినీ ఇదివరకే బలపరచి వున్నారు.

కాగా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం లోగడ కాంగ్రెసు కార్యవర్గం చేసిన సూచనలనుకూడా వదలివేసి, ఇంగ్లీషులోనే మరికొంతకాలం ఉత్తర ప్రత్యుత్తరాలు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణ అను రెండు అంశాలను మాత్రం అంగీకరించింది.

ఈ సంవత్సరం జనవరి 26 కు పూర్వమున్న పరిస్థితే మరికొంతకాలం కొనసాగుతుందన్నమాట.

హిందీ యేతర ప్రాంతాలలో జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరగాలనే సూచనైతే ఉన్నదికాని, కేంద్రానికి హిందీ రాష్ట్రాలకు మధ్యజరిగే ఉత్తర ప్రత్యుత్తరాల విషయమై ఎట్టి ప్రస్తావన లేదు. కనుక హిందీ రాష్ట్రాలు ఇంగ్లీషును వెన్వెంటనే తొలగించి, కేంద్రంతో హిందీలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరపవచ్చునన్న భావం కలుగుతున్నది

ఇలా జరిగినట్లయితే, హిందీ రాష్ట్రాలలోనూ, కేంద్ర ప్రభుత్వంలోనూ, ప్రస్తుతం పనిచేస్తున్న హిందీయేతరప్రాంతాల ఉద్యోగులకు ఇబ్బందులు కలుగవచ్చు కనుక ఈ మార్పుకూడా క్రమబద్ధంగా జరిగేటట్లు చూడాలి.

ఇంగ్లీషుస్థానాన్ని హిందీ ఆక్రమించటమా, లేదా? ఎంత త్వరగా ఈ మార్పు జరగాలి-అనే ప్రాతిపదికపైనవే కేంద్రం భాషా వివాదాన్ని పరిష్కరించ జూస్తున్నదిగాని ప్రాంతీయభాషలను, అభివృద్ధి చేయాలనే దృష్టే కనవడదు మాటమాత్రం అవిషయం చెప్పినా, అందుకుగాను నిర్దిష్టంగా తీసుకుంటున్న చర్యలేవీ లేవు.

ఈ విషచక్రం నుండి బైటపడితేనే భాషాసమస్యకు పరిష్కారం లభిస్తుంది.

పార్లమెంటులోనూ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలలోనూ, అన్ని ప్రాంతీయ భాషలకు స్థానం కల్పించడం ఇందుకు తొలి చర్య. కనీస చర్య కూడా

ఈ మార్పు అసాధ్యమైన దేమీ కాదు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి పరచిన ఈ కోణంలో పార్లమెంటు చర్చలను ఒకే సమయంలో అన్ని భాషలలోకి తర్జుమా చేయించటం కష్టసాధ్యం కాదు

భాషా సమస్యపై జనవరి, ఫిబ్రవరి నెలల్లో జరిగిన అందోళన చలారిపోయిందికదా? కనుక ఇంగ్లీషును మరికొంత కాలం కొనసాగిస్తామనే హామీతో ఈ సమస్య నిక పక్కకు నెట్టవచ్చునని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లుంది

ఈ ధోరణి పూర్తిగా పొరపాటు

వివిధప్రాంతాలమధ్య అర్థికాభివృద్ధిలోనూ ఉద్యోగాల పంపిణీలోనూ అసమానతలు కొనసాగినంతవరకూ, ప్రాంతీయ విద్వేషాలు, భాషావివాద రూపంలో వ్యక్తమౌతూనే ఉంటాయి

ఆంధ్ర, పంజాబ్, దక్షిణాదిరాష్ట్రాలే కాక గుజరాత్‌వంటి ఉత్తరాది రాష్ట్రాలుకూడా కోటా పద్ధతి అవసరమని ఇదివరకే తెలియజేశాయి

కేంద్ర ఉద్యోగాలలో కోటా పద్ధతి ప్రాంతీయ భాషలలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణ ఈరెండు సూత్రాలను కేంద్రం ఆమోదించేటట్లు తాను కృషిచేయగలనని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

జూన్ 1, 2, తేదీలలో జరిగే కాంగ్రెసు కార్యవర్గం, ఈ సమస్య సమగ్రపరిష్కారానికి తోడ్పడేసూచనలను గాక శేషం కేంద్రమంత్రివర్గం ప్రస్తుతం పొందించిన బిల్లును మాత్రమే అంగీకరించినట్లయితే, తిరిగి చేశంలో, భాషా వివాదం రగుల్కొనడానికి కోడ్పడినట్లవుతుంది.

జాతీయ సమైక్యత అత్యవసరమైన ఈ పరిస్థితులలో భాషా సమస్యపై వివాదాలు రెచ్చగొట్టడం ఎంత ప్రమాదకరమో కేంద్ర ప్రభుత్వ బాధ్యులు గుర్తించాలనికోరుతున్నాం

ఇంగ్లీషు సహభాషగా కొనసాగాలి

బెంగ[illegible]

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ప్రేమ్ కాసిన్ నేదిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ భాషా విషయంలో తీవ్ర విభేదాలున్నాయని, ఇంగ్లీషును వెంటనే రద్దు చేయాలి యస్. యస్.పి కోరుతున్నదని, హిందీయేతర ప్రజలు కొనసాగకాలం ఇంగ్లీషు సహభాషగా వుండాలని, పి, యస్, పి కోరుతున్నదని అన్నారు.

హిందీ,హిందీయేతరమండలాలూగా దేశాన్ని విభజించాలనేవరకుకోహియారాలాదిపిఎస్.పి. నాయకులు వెళ్లారని అన్నారు

ప్రతిపక్ష పార్టీలతో బహిరంగసభను నిర్మించాలనే విషయంలోనూ తీవ్ర విభేదాలున్నాయన్నారు. ప్రతిపక్ష పార్టీలమధ్య ఐక్యత పొర్వమూకాదు. వాంచనీయమూ కాదని పి. యస్, పి భావిస్తున్నదన్నారు. సాంఘిక, ఆర్థిక విధానాలలో ప్రజాస్వామ్య పార్టీలు కనీస ప్రాతిపదికపై ఐక్య సంఘటనగా ఏర్పడితే, అది ప్రస్తుత ప్రభుత్వం కంటే ఏకకంగానూ అభివృద్ధి కరమయినదని కాలేదని తెలిపారు.

ఒకవేళ అటువంటి ప్రభుత్వం ఏర్పడినా అది మాత్రం స్థిరంగా వుండదని తెలిపారు.

కాశ్మీర్ సమస్య

కాశ్మీర్ సమస్యను గురించి ప్రసావించి అబ్దుల్లా తనని తాను నాశనం చేసుకున్నాడని అన్నారు. కాశ్మీర్ సమస్యను అయన మరింత క్లిష్టం చేశారని అన్నారు.

భారతీయుడుగా సంకటం చేయడానికి అబ్దుల్లా తిరస్కరించినప్పుడు అయన కవలు స్వాప్‌పోస్టు ఇవ్వడం ప్రభుత్వం తప్పని విమర్శించారు.

జాతీయ ప్రమోజనాలకు భంగకరమయిన పద్ధతిలో అబ్దుల్లా వ్యవహరించారన్నారు.

దేశాన్ని సౌభాగ్యవంతంచేసిన నెహ్రూజీ

ప్రథమ వర్ధంతి సభలో శ్రీ మీనన్ ప్రసంగం

న్యూఢిల్లీ, మే 28

గత అర్థశతాబ్ద కాలంలో భారత దేశాన్ని నిండిన నెహ్రూ యెన్నో విధాలుగా సౌభాగ్యవంతం చేశారని శ్రీ వి. కె కృష్ణమీనన్ అన్నారు.

యంగ్ క్రిస్టియన్ సంస్థ వారు నెహ్రూ ప్రథమ వర్ధంతిని ఏర్పాటుచేసిన సంస్మరణలో ప్రసంగిస్తూ, శ్రీ మీనన్, లాహోర్ కాంగ్రెసులో చేసిన సంపూర్ణ స్వాతంత్ర్య ప్రతిజ్ఞ -టినుండి దేశాన్ని పండిత నెహ్రూజీ దేశాన్ని అర్థికాభివృద్ధి పథాన నడిపించారనీ, దేశ ఉత్పత్తి ఫలాలను కార్మికులే అనుభవించేలా ఆయన చేశారని శ్రీ మీనన్ అన్నారు.

విశేష ప్రాధాన్యంగల 8 రోజుల సోవియట్ పర్యటనను పూర్తిచేసుకొని, ప్రధాని శ్రీ నెహ్రూ ఢిల్లీకి తిరిగి వచ్చారు.

ఢిల్లీలోని ఉన్నతాధికారి వర్గాలలో ఎక్కడ లేని సంచలనం కానవస్తున్నది. ఏమిటీ విశేషం? ప్రముఖమైన పదవులేమైనా వదులగా సంభవించి నన్నవా? బ్రిటిషు మధ్యవర్తులు నెరపుతున్న రాజీ సంప్రదింపులు ఫలించి, కచ్ వ్యవహారం ఒక కొలికికి వస్తుందా? లేక ఆ ప్రయత్నం విఫలమై భారత-పాక్ సంబంధాలలో భగ్న ప్రేమికుడు ఏదైనా సంభవిస్తుందా?

ఈ ప్రశ్నలను గురించి న్యూఢిల్లీ వర్గాలు ప్రస్తుతం తీవ్రంగా చర్చించుకొంటున్నాయి.

ప్రధానిశాస్త్రి మాస్కో పర్యటన పర్యవసానాలను దృష్టిలో వుంచుకొని, ఈ అంశాలను ఈ వర్గాలవారు పరిశీలిస్తున్నారు.

సోవియట్ యాత్ర లాభ, నష్టాల బేరీజు చేయడంలో ఢిల్లీ ఇప్పుడు నిమగ్నమైవుంది.

ఇంతవరకు వెలడైన విశ్లేషణలన్నిటి సారాంశమే, ప్రధాని శాస్త్రి యాత్ర పూర్తిగా జయప్రదమైనట్టు తేలుతున్నది.

భారతదేశ ఆర్థికాభివృద్ధికి సంబంధించిన సూత్రాలను పటిష్ఠపరచడానికి సోవియట్ నుండి సహకారం అందగలదని తేలింది.

ఒక మహారాజ్యానికి రక్షణపాదులైన సోవియట్ నాయకులు భారతదేశం నుండి ప్రదర్శించిన అసాధారణమైన స్నేహభావం విలువను అంచనా కట్టడం ఎలా? దానివల్ల భారతదేశం రాజకీయంగా, నైతికంగా ఎంత పుంజుకొన్నదో ఎవరు లెక్కగట్ట గలరు? విదేశ న్యూఢిల్లీ వర్గాలవారు ఏ మాత్రం తక్కువ అందనా వేయడంలేదు.

అంతే, ఈనాడు భారతదేశ భద్రతకు, ప్రాదేశిక సమగ్రతకు వస్తున్న ప్రమాదం విషయంలో సోవియట్ నాయకుల భావాలు ఎలా వున్నాయి అన్న విషయం మరింత సన్నగా తెలుసుకోవాలని ఆ వర్గాలవారు ఆతురతను వ్యక్తం చేస్తున్నారు.

సోవియట్ నాయకులతో తాను జరిపిన చర్చల వివరాలను వెలడించడానికి ప్రధాని శాస్త్రి సిద్ధంగా లేరు. అయితే అయన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో, "భారత, సోవియట్ స్నేహసంబంధాలలో కొత్త ఆనుబంధం ఏర్పడినట్టు పేర్కొన్నారని రూఢిగా తెలుస్తున్నది. ఏమిటీ స్నేహ సంబంధాలలోని కొత్త అనుబంధం?" అన్న దానిని గురించి ఢిల్లీ వర్గాలు పరిశీలిస్తున్నాయి.

భారతదేశ ప్రాదేశిక సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని కాపాడుట అనే అంశం అత్యంత ప్రధానమైన విషయంగా సోవియట్ నాయకులు పరిగణిస్తున్నారని తెలియవస్తున్నది.

దీని భావమేమిటి? అదరణలో ఇది ఏ రూపం తీసుకొంటుంది? ఇది భవిష్యత్తులో గాని వ్యక్తంగా బయటపడదు.

పాకిస్తాన్‌ఎట్ల సోవియట్ వైఖరిలో కొంత మార్పు కనిపిస్తున్నది అమెరికా చేతిలో పాకిస్తాన్ పూర్తిగా కీలుబొమ్మ. అని అమెరికా వైఖరి స్థానం అన్న తమ పూర్వ అవగాహనను కొద్దిగా మార్చవలసిన అవసరం వున్నట్లు వారు భావిస్తున్నారు.

అమెరికన్ కక్ష్యను చీలికడానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నది.

పాకిస్తాన్‌లో కానవస్తున్న ఈ కొత్తధోరణిని ప్రోత్సహించాలని సోవియట్ నాయకులనిస్తున్నారు. దీని దృష్ట్యా, భారత-పాకిస్తాన్ వివాదం విషయంలో పాకిస్తాన్ ది తప్పు అని బాహాటంగా అందిందడం వారు భావించరాదు గాని, ప్రయోజన దాయకంగాని కాదని వారు అభిప్రాయపడుతున్నారు. బాహటమైన అండ నలు మరుగు దొత్యవరంగా పాకిస్తాన్ పై ఒత్తిడి తేవడంవల్లనే ఇప్పటి పరిస్థితిలో హెచ్చుప్రయోజనం కలుగగలదనికూడా వారు అభిప్రాయపడుతున్నారు.

భారత-పాకిస్తాన్ వివాదాలపై విదేశీ ప్రభావాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలి. ఈ వివాదాలన్నింటికీ మూలం సామ్రాజ్యవాద రాజ్యాశే నని సోవియట్ నాయకులు ఇప్పుడు అనప్పటంగా ప్రకటిస్తున్నారు.

అంగ్లో - అమెరికన్ ప్రభావాన్ని పారద్రోలినట్లు. భారత పాకిస్తాన్ దేశాలు రెండూ ఈ వివాదాలను తమంతట తామే పరస్పరం పరిష్కరించుకొనగలవని కూడా సోవియట్ నాయకులు నమ్ముతున్నారు. ఇందుకు తమకు చేతనైనంత మేరకు దోహదం కల్పించాలని వారు కోరుకొంటున్నారు

ఈ పరిణామాలు, దీర్ఘకాలిక దృక్పథం దృష్ట్యా సోవియట్ యూనియన్ భారత పాకిస్తాన్ వివాదం విషయంలో తమ వైఖరిలో కొద్ది మార్పు చేసుకొంటున్నారు.

కచ్ విషయంలో భారతదేశ వైఖరిపట్ల సోవియట్ నాయకులు తమ పూర్వ సానుభూతిని వ్యక్తంచేస్తూనే,ఆచేనమయంలో ఆ పాను దూరి పూర్వకమైన వైఖరి పరిష్కారం కావడానికి వీలుగా వారు బహిరంగ ప్రకటన చేయడానికిమాడుగా, మరొక పద్ధతిలో తమ పలుకుబడిని వినియోగిస్తున్నారు.

కాశ్మీరు సమస్యపై కూడా భారత దేశానికి సోవియట్ యూనియన్ ఒకవైపు పూర్తి బలపడ్డు తూనే; మరొకవైపు ఈ సమస్యపై భారత, పాకిస్తాన్ దేశాలు ద్వైపాక్ష సంప్రదింపులద్వారా పరిష్కారం కుదుర్చుకుంటే తాను హర్షించగలనని వ్యక్తం చేస్తూ వుంటుంది.

కచ్ విషయంలో బలప్రయోగం విస్తృతంగా పాకిస్తాన్ పక్షపాతంగా సోవియట్ యూనియన్ విపరమైనదే. అప్పుడు మరింత శక్తివంతమైనదర్యన మాస్కో అనలంబిస్తుంది.

సోవియట్ యూనియన్ చేపడుతున్న ఈ కొత్త పద్ధతి భారతదేశానికి ప్రయోజనకరమైనదే మాత్రమేకాక మనదేశంలో సుస్థిరత సాధించడానికి కూడా సహాయకరం కాగలదు

భారత-పాక్ రంగంలోకి సోవియట్ యూనియన్ ప్రవేశించడంవల్ల పశ్చిమ రాజ్యాలు అసూయా ప్రాయంగా ఈ అనుబంధం నుండి తుడిచిపెట్టబడవచ్చు. తత్ఫలితంగా, ఈ అనుబంధంలో సమతుల్యత పూర్తిగా నెలకొనవచ్చు.

అయితే ఇవన్నీ దీర్ఘకాల లక్ష్యాలు ఈ కొత్త విధానాన్ని అమలు జరపడంలో సోవియట్ దౌత్య నీతి ఎంతవరకు నెగ్గుతుంది?

ఉదాహరణకు, కచ్ రాన్ ప్రాంతంలో యుద్ధపూర్వ పరిస్థితిని నెలకొల్పవలసిన అవసరాన్ని రావల్పిండి చేత మాస్కో గుర్తించేటట్లు చేయగలుగుతుందా? ఈ విషయంలో ఢిల్లీ వర్గాలకు నమ్మకంలేదు అనిపించేంగా గుర్తించజేసే శక్తి మాస్కోకు వున్నట్లు వారు అనుకోవడంలేదు

రావల్పిండి అందుకు అంగీకరించినప్పుడు, మరి మాస్కో అటువంటి తీసుకొనే తత్వం ఏమిటి? ఈ వివాదంనుండి ప్రారంభమైన సంపూర్ణ

1200 మంది రాయలసీమ గ్రామాధికార్ల రాజీనామా

ఉన్నిధాన్ కమిటీ సిఫారసులను అమలు జరపడంలో ప్రభుత్వ జాప్యానికి నిరసనగా

కర్నూలు, మే 24

గ్రామాధికార్ల సర్వీసు ముప్పుగు విషయాలలో ప్రభుత్వం దద్దమ్మ హామీలా యివ్వనందుకు నిరసనగా రాయలసీమ ప్రాంతానికి చెందిన 12 వందలమందికిపైగా గ్రామాధికార్లు రాజీనామాలు యిచ్చారు.

ఈ విషయాన్ని రాయలసీమ గ్రామాధికార్ల సంఘ కార్యదర్శి శ్రీ వై. వి. సంజీవరావు వేరొక్కడ చెప్పారు. దద్దమ్మ హామీలను కల్పిస్తూ ఉన్నితన్ కమిటీ చేసిన సిఫారసు అమ తమ సంఘం అంగీకరించిందని, కాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో అమలు జరిపిస్తున్న జాప్యం చేసే ఎత్తుగడల మూలంగా గ్రామాధికార్లు తీవ్రమైన దైన్య స్థితిలోనున్నారన్నారు.

కలవుమంది వచ్చిన గ్రామాధికార్లకు వాళ్ళ సర్వీసులు క్రాక్కాలికమనే పాలకులో తిరిగి కార్యకలాపం అప్పగించడానికి ప్రభుత్వాధికార్లు నిరాకరిస్తున్నారని ఆయనన్నారు.

ప్రభుత్వం ఉన్నితన్ కమిటీ సిఫారసులను అమలుజరిపే నాటివరకూ, గ్రామాధికార్ల సంఘ పోరాటవర్గ హక్కులను రద్దుచేస్తూ సుప్రీంకోర్టు తీర్పు యిచ్చినప్పటికీ ముందున్న ఎరిపిలిని యథాతథంగా వుండాలని ఆయన అన్నారు.

రాయలసీమ ప్రాంతమైన కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలలో కి పేలమంది గ్రామాధికార్లు ఉన్నారు. వీరిలో ఇప్పటికే 12 వందల మందికిపైగా తమ రాజీనామాలను ప్రభుత్వానికి సమర్పించారు.

శాస్త్రి మాస్కోపర్యటన ఆశాభంగం

కల్గించిందట

ప్రేమ్‌బాసిన్ పత్రికాగోష్ఠి

బెంగుళూరు, మే 24

ప్రధాని శాస్త్రి సోవియట్ పర్యటన ఫలితాలవల్ల తనకు ఆశాభంగం కల్గిందంటూ పి. యస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్ బాసిన్ వేడుక ప్రకటన చేశారు.

ఉభయదేశాల ప్రధానుల సంయుక్త ప్రకటనలో భారతదేశంపై చైనాదాడిని గురించిగానీ, కచ్ సరిహద్దులపై పాకిస్తాన్ దురాక్రమణ గురించిగానీ ప్రస్తావించలేదని. చైనా జరిపిన రెండవ అణుబాంబు పరీక్షనుగూడా ఖండించలేదని అన్నారు. పైగా రష్యాకు వ్యతిరేకమన్న వమన్యలను మాత్రం సంయుక్త ప్రకటనలో ప్రస్తావించటం జరిగిందని అన్నారు.

అయినింకా యిలా అన్నారు:

భారతదేశానికి తన పొరుగు దేశాలతోగల వివాదాల విషయంలో రష్యా స్పష్టంగా తాము భారతదేశం తరఫున నున్నామని చెప్పటానికిగల ఇబ్బందుల్ని ఎవరయినా అర్థం చేసుకోగలరు. కాని, భారతదేశం రష్యాకున్న సమస్యల విషయంలో ఎందుకు మాట జారారు? రెండు స్వతంత్ర దేశాల మధ్య సమానత్వ ప్రాతిపదికపైగల సంబంధాలకిది తార్కాణం కాజాలదు.

భారత అర్థికాభివృద్ధికి యిచ్చే సహాయాన్ని ఎక్కువ చేయడానికి రష్యా అంగీకరించినందుకు హర్షం వెలిబుచ్చారు

అమెరికా, రష్యా, తదితర మిత్రదేశాల నుండి వస్తున్న ఆర్థిక, సాంకేతిక సహాయానికి ఎవరయినా హర్షం ప్రకటిస్తారని అన్నారు. 'ఆర్థిక సహాయం' 'రాజకీయ' మద్దతు అనేవి రెండూ రెండు ప్రత్యేక అంశాలని శ్రీ బాసిన్ చెప్పారు.

విదేశాలిచ్చే పెద్దపెద్ద మొత్తాల ఆర్థిక సహాయం, దేశప్రయోజనాలను గురించి ఆలోచించటం నిస్కరించ రాదని అన్నారు.

"రక్షణ విషయాలలో ఏ ఒక్క అగ్రరాజ్యం మీదో భారతదేశం ఆధారపడి ఓటికోరుగు చేశాన్ని మనస్వతంత్రతకోసం రక్షించుకోవడానికి ప్రయత్నించాలి" అని సూచించారు.

మైసూరు రాష్ట్రంలో కిరోసిన్, డీసెల్ అయిల్ కరువు ఏర్పడటంవల్ల ఆయన తన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు.

మైసూరు రాష్ట్రంలో కిరోసిన్యిం రు1.50 పై. కిరోసిన్ సీసా 15 రూ పాయి వున్నదని, డీసెల్ అయిల్ దొరకటంలేదని అన్నారు.

మూడవసారి ఎవరెస్ట్ ఎక్కిన భారతీయ పర్వతారోహకులు

న్యూఢిల్లీ, మే 24

భారతీయ పర్వతారోహకులు శ్రీ వి. పి. ఓబ్రా (31) అంగ్ కామి [24] వేటి ఉదయం గం 10.45 నిముషాలకు 29 025 అడుగుల ఎత్తుగల ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించారు.

శిఖరాగ్రంలో నిండిన ఇద్దరు భారతీయ పర్వతారోహకులను క్రింద ప్రధాన కార్యాలయంలోనివారు వైర్లెస్‌ల్లద్వారా చూడగలారు.

శ్రీ యు. టి. ఓబ్రా, అంగ్‌కామిలు ఎవరెస్టును అధిరోహించటంతో భారత పర్వతారోహకులు మూడవసారిగా ఎవరెస్టుపై విజయం సాధించారు. 1963 లో అమెరికా పర్వతారోహకులుకూడా మూడుసార్లు ఎవరెస్టును అధిరోహించారు.

భారత పర్వతారోహకులు ఎవరెస్టును అధిరోహించేందుకు చేసే నాల్గవ ప్రయత్నం వాతావరణంపైఆధారపడివుందని తెలుస్తున్నది.

శ్రీ శాస్త్రి అస్సాం పర్యటన రద్దు

షిల్లాంగ్, మే 24

ప్రధాని శాస్త్రి తన అస్సాం పర్యటనను రద్దు చేసుకున్నారు. శ్రీ శాస్త్రి జూన్ మొదటివారంలో అస్సాంలో పర్యటిస్తారని మొదట ప్రకటించబడింది.

ఈ విషయం అస్సాంలో పర్యటించిన సందర్భంగా విలేకరులతో వ్యక్తం చేస్తూ ప్రధాని శాస్త్రి అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా వర్తమానం పంపారు.

సేలంలో హరిజన సంక్షేమ కార్యక్రమాలు

సేలం, మే 24

మద్రాసు హరిజన సంక్షేమ శాఖ 64-65 సంవత్సరంలో సుమారు రు. 21 లక్షలను హరిజనోద్ధరణకై వెచ్చించి సేలంలో అనేక కార్యక్రమాలను నిర్వహించిందని జిల్లా సంక్షేమశాఖా ఉద్యోగి శ్రీ కె. పిచ్చయ్యగారు తెలియజేశారు.

అస్సాంలో కలరాతో 107 మంది మరణం

షిల్లాంగ్, మే 24

అస్సాంలోని, కాచరూన జిల్లాలో, అనేక ప్రాంతాలలో కలరావ్యాధి రాజరంగల్లు, సుమారు 107 మంది మరణించారని అధికార వార్త. క్రిందటి నెలనుంచీ ఈ అంటువ్యాధి ప్రారంభమైంది.

ఉ. వియత్నామ్ టార్పెడో బోటుపై అమెరికా బాంబులు

సైగాన్, మే 24

రోజునాడలో ఉత్తర వియత్నాంకు చెందిన టార్పెడో బోటు నౌకదానిని తమ విమానాలు బాంబులువేసి ముంచివేశాయని అమెరికా అధికారులు నే దీక్కడ ప్రకటించారు.

ఏప్రిల్ 28 నుంచి నేటికి ఉత్తర వియత్నామ్‌కు చెందిన ఏడు టార్పెడో బోట్లను తమ వైమానిక దళాలు ముంచి వేశాయని అమెరికా అధికారులు ప్రకటించారు.

విన్న దక్షిణ వియత్నామ్‌కు, అమెరికాకు చెందిన 180 విమానాలు ఉత్తర వియత్నాం భూభాగంపై బాంబుల వర్షం కురిపించాయి అయితే నేడు అమెరికా విమానదాడుల తీవ్రత తగినట్లు తగ్గుతున్నట్లు కన్పడుతున్నది.

సౌదీఅరేబియా రాజుతో ఉపరాష్ట్రపతి సంప్రతింపులు

రియాద్, మే 24

